అడల్ట్స్ ఓన్లీ కథ A

# ఆపద్ధర్మం

శ్రీరామ్ పాణంగిపల్లి


విక్రమ్‌కు నరాలు చిట్లిపోతున్నాయి.

తల బద్దలయిపోతోంది. అతనేనాడూ ఇంతటి ఉత్కంఠ పరిస్థితికి లోనుకాలేదు! స్థిరంగా కూర్చోలేకపోతున్నాడు. లేస్తున్నాడు. అక్కడికక్కడే పచార్లు చేస్తున్నాడు. గోడ గడియారం చూస్తున్నాడు. డ్రెస్సింగ్ టేబులు ముందు నిలబడి క్రాఫ్ సవరించుకుంటున్నాడు.

పోనీ, ఓసారి ఫోన్ చేస్తేనో?

ఫోన్ దగ్గరకెళ్ళాడు. నంబరు డయల్ చేయబోయాడు.

ఆమె వస్తానంది. 'వస్తా'నంటే తప్పక వస్తుంది! ఆ నమ్మకం ఆమె మీద ఉంది. వస్తానని ఎగవెయ్యటం, నమ్మించి మోసం చెయ్యటం, నువ్వు లేకపోతే బ్రతకలేకపోతున్నాననటం రాత్రల్లా నువ్వే కలలో చంపుకు తిన్నావనటం - చేతికందిన డబ్బు గుంజుకోవటం అవసరానికి తనువు అర్పించి, వలపు చిలకరించటం- ఇలా ఎంతోమంది ఆడవాళ్ళ అనుభవాల నేపథ్యంలో విసిగిస్తే- పట్టువదలక వెంట పడితే తన వలలో పడకుండా ఏ 'ఆడచేప' తప్పించుకోలేదని విక్రమ్ నమ్మకం!



కానీ-

తను 'పన్నిన వలలేవీ' స్మిత ముందు పనిచెయ్యలేదు.

దాంతో విక్రంలో పట్టుదల పెరిగిపోయింది.

ఎలాగైనా, ఏ విధంగానైనా ఆమెను పొందితీరాలని పట్టువదలని విక్రమార్కుడయాడు.

గతంలోకెళ్తే-

ఆ అపార్ట్‌మెంటు తీసుకున్న మరుసటి రోజే తీగమీద చీర ఆరేస్తూ కనిపించింది. మేఘం లేని మెరుపు తళుక్కుమంది. అనుకోకుండా ఆమె కళ్లు తన కళ్ళలో చిక్కుకున్నాయి. పుత్తడి బొమ్మలాగా ఉందామె.

''స్మితా!'' క్రింద నుండి పిలుపు.

''ఆ..వస్తున్నా!'' అంటూ వెళ్తోన్న తొందరలో ఆమె గుండెల మీద ఆచ్ఛాదన తొలిగింది. విక్రమ్ కళ్ళలాగే ఆమె ఎదపైపయ్యెద తత్తరపడినట్లుంది. ఉత్తుంగ శిఖరాల్లా ఆమె యౌవన ప్రౌఢిమ విక్రమ్ గుండెల నదిరించింది. చీర కుచ్చెళ్ళకూ- జాకెట్టుకూ మధ్య నునుపైన పాలరాతి లాంటి పొట్టభాగం విక్రంలో విద్యుత్తును ప్రసరింపజేసింది. ఆమె వెంటనే చీర సవరించుకుంది. తన కళ్ళ కెమేరా ఆమె రూపాన్ని 'క్లిక్' చేయటం ఆమె గమనించినట్లే ఉంది.

చటుక్కున దిగిపోయింది.

ఆమె పేరు 'స్మిత!' విక్రం

## మార్పు

'చూపుల్తో గుచ్చేసే' స్ట్రక్చర్ ఉన్న రక్షిత మళ్లీ అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. ఇడియట్, పెళ్లాం ఊరెళితే, నిజం, లక్ష్మీనరసింహ, ఆంధ్రావాలా వంటి చిత్రాల్లో నటించిన రక్షిత ఇప్పుడు చాలా లావై పోయిందంటున్నారు. ఇండస్ట్రీలోకొచ్చి అనుకున్న టైంకన్నా ఎక్కువ పేరు సంపాదించుకుని ఆ ఆనందంలో డైటింగ్‌కి స్వస్తి చెప్పిన రక్షిత ముద్దుగా ఉండాల్సింది పోయి బొద్దుగా మారిపోయిన రక్షిత కఠినమైన ఎక్సర్‌సైజ్‌లతో శరీరానికి పని చెబుతోంది. ఇప్పుడేమో అటు తమిళం, ఇటు కన్నడ చిత్రాల్లో నటిస్తూనే తనకి మంచి బ్రేక్‌నిచ్చిన తెలుగు సినిమాల్లో పూర్వ వైభవం కోసం చూస్తోందీ భామ.

పెదాలు తమకంతో ఉచ్ఛరించాయి. ఎంత చక్కని పేరు? ఆమెను ఒక్కసారి.. తన కౌగిలిలో ఖైదీని చెయ్యాలి! సుఖాల అంచులు చూడాలి! ఒక్క రాత్రి.. కనీసం ఒక గంట.. కొన్ని క్షణాలయినా చాలు.. అది స్వర్గం.. అదే జీవితం.. అప్పుడే సార్థకం!

ఆ రాత్రి-

గదిలో లేత గులాబీ చీర, కురులలో విరులతో లహరి. ఎప్పుడొచ్చిందో తెలీదు. విక్రం ఎం.టి.వీని చూస్తున్నాడు. అర్ధనగ్న తారల.. కేబరే డ్యాన్సర్ల.. శృంగార భంగిమలు.. కాని అతనికి ఆ రూపాలన్నింటా 'స్మిత' రూపమే కనిపిస్తోంది.

''హలో! ఈ రాత్రి వాటితోనే సరిపుచ్చుకుంటారా?'' నిష్ఠుర స్వరంతో లహరి. త్రుళ్ళిపడ్డాడు.

''నాకు నిద్రొస్తోంది'' అని ప్రక్క మీద పడుకుని, దుప్పటి ముసుగుతన్నింది.

''హాయ్ డియర్! కోపమా? నిన్ను పరీక్షిద్దామనే.. అల్లరి చేసా!''

''అంతొద్దులెండి''

''మరెంత కావాలి?'' దుప్పటిలో దూరి అల్లరి చేసాడు.

''చాల్లెండి. దగ్గరున్న 'అమ్మాయి' కంటే అందని 'బొమ్మ'లే ఆనందాన్నిస్తే.. వాటితోనే కాలక్షేపం చెయ్యండి!'' తన పొట్టమీద సరిగమలు మీటుతోన్న విక్రమ్ చేతిని సున్నితంగా విసరికొడుతూ బోర్లాపడుకుంది లహరి.

''అది కాదోయ్.. నీ ఒక్కదానికే వీడియో తీసి చూడాలనే ఆలోచనలో ఉన్నప్పుడు నువ్వొచ్చావు''

''యూ.. సిల్లీ'' కిలకిలా నవ్వింది. అతని మంత్రాలకు ఆమె పరవశమైంది. సూర్యరశ్మి సోకిన మంచు బిందువులా కరిగి అతన్నంటుకుపోయింది.



అదే సమయంలో-

''ఏంటోయ్- రోజూ బోరు కొడుతోంది అనేదానివి. ఎదరగా ఎవరో దిగినట్లున్నారు. పరిచయం చేసుకున్నావా?'' అన్నాడు గమ్మత్తుగా.

''నిన్న ఆమే వచ్చింది. కొత్తగా బదిలీ మీద ఈ ఊరొచ్చారట. ఆయనది ఫీల్డు వర్కట. ఆమె పేరు స్మిత. ఆయన పేరు పురుషోత్తమ్. 'మేడ్ ఫర్ ఈచదర్'లా ఉంటారు. మీరాయన్ని చూళ్ళేదా? అమితాబచ్చనంత పొడుగు. అయితే అంతకంటే బావుంటాడు. వాళ్ళకో బాబు!'' అందామె.

కావలసిన సమాచారం భార్యవల్ల తెలుసుకున్నా- లహరి వాళ్ళాయన్ని అంతగా పొగట్టం విక్రంకి అంతగా రుచించలేదు.

అందుకే ఆ మాటలు అక్కడితో ఆపేసాడు!

ఆమె అందించిన సమాచారంలో ప్లస్‌పాయింట్ అతనిది 'ఫీల్డు వర్కు' కావటం. ఆ తరువాత ఎన్నిసార్లు ప్రయత్నించినా ఆమె కనిపించలేదు.

ఆ రోజు-

శ్రావణ శుక్రవారం. ముఖాన పసుపు, నుదుట గుండ్రని బొట్టు- లేత పసుపు రంగు చీరతో, తలంటుకున్న శిరోజాలు వదులుగా దువ్వుకుని, లక్ష్మి గుమ్మంలో అడుగు పెట్టినట్లు వచ్చి నిల్చుందామె. విక్రం అదృష్టం.. లహరి బాత్రూంలో ఉంది.

''ఆవిడ లేరా?'' నిశ్శబ్దంలో సంగీత స్వరంలా మోగిందామె గొంతు.

''అయిదు నిమిషాలు. వచ్చేస్తుంది. కూర్చోండి''

''సరే. మళ్ళీ వస్తా'' అని తెర మీద బొమ్మ చెదిరిపోతున్నట్లుకాగా

''పరవాలేదు. కూర్చోండి. లహరీ.. లహరీ! త్వరగా రా'' అని భార్యని కేకేస్తూ కుర్చీ చూపించాడు. ఆమె కూర్చుంది కుదురుగా చేతిలో బేగ్ పక్కన పెట్టి.

''మీవారేం చేస్తుంటారు?''

''పోస్టలు డిపార్ట్‌మెంట్''

''ఫీల్డ్ వర్కా?''

తలూపింది.

''ఫీల్డు వర్కయితే చికాకే. అలిసిపోయి ఇంటికొస్తారు. సుఖం ఉండదు'' ఆమె జవాబివ్వలేదు.

''మీ పేరు?''

''స్మిత''

''మనిషికి తగ్గ పేరు'' తెగించి బయటకే అనేసాడు.

ఆమె నవ్వింది వెన్నెల ఒలకబోస్తూ.

''మీరేం చదూకున్నారు?''

''బి.ఏ. లిటరేచర్''

''సబ్జక్టు?''

''తెలుగు''

''అందుకే అంత మంచి పేరు సెలెక్టు చేసుకున్నారు'' అన్నాడు.

''నా పేరు నేను పెట్టుకోను కదా'' అందామె.

''అఫ్‌కోర్సు. మీకా పేరు ఆ బ్రహ్మదేవుడే పెట్టేసాడంటాన్నేను''

ఆమె చిన్నగా నవ్వింది.

''మీరలా నవ్వుతుంటే మొగ్గనుండి పువ్వు దశకు మారుతున్న ఎర్రగులాబీలా ఉన్నారు. నాకు తక్కువగా మాటాడే మీలాంటివారితో గడపటం..అయ్‌మీన్..మాట్లాడించటం...ఎంతో ఇష్టం!'' అంటున్నంతలో లహరి వచ్చింది.

''ఓ..మీరా? బావున్నారా? శుక్రవారం కదా! నోమా? నేనీ సంవత్సరం పెట్టుకోలేదు. మావారు బాగానే కాలక్షేపం ఇచ్చారనుకుంటాను'' అంది భర్తను అదోలా చూస్తూ.. జుట్టు కురులు తువ్వాలుతో దులుపుకుంటూ వస్తూ.

స్మిత లేచింది. బొట్టు పెట్టింది. పసుపు కుంకాలిచ్చింది. సాయంకాలం రమ్మంది.

ఆ తరువాత అప్పుడప్పుడు ఎదురైనప్పుడు నవ్వులతో పలకరించటం...కళ్ళతో కబుర్లు చెప్పటం జరిగినా..మెట్టు ముందుకెళ్ళలేకపోయాడు.

ఒకసారి ఇంటికొచ్చేసరికి తాళం వేసి ఉంది. భార్య ఎటో వెళ్ళినట్లుంది. చుట్టూ చూస్తుండగా, ''తాళాలిక్కడిచ్చారండి. బజారుకెళ్ళారు'' అని తాళాలు తేవటానికి ఆమె ఇంట్లోకెళ్ళటంతో విక్రం ఆ ఇంటిలోకి దారితీసాడు. ఆమె లోనుండి వచ్చి విక్రంని చూసి, ''రండి. కూర్చోండి'' అని కుర్చీ చూపింది.


''ఆయన్లేరా?''

''కేంపెళ్ళారండీ. నిన్ననే. వచ్చేసరికి రెండు రోజులవుతుంది'' ఆమె అంటున్నంతలో 'మమ్మీ' అనుకుంటూ వాళ్ళ బాబు పరిగెత్తుకుంటూ వచ్చాడు.

''మీ బాబా?''

''అవునండీ. అంకుల్‌కి నమస్కారం చెప్పు నాన్నా'' అంది.

పిల్లాడు నమస్కారం చేసాడు.



బాబును దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకుని ''అంతా మీ పోలికే!'' అన్నాడు.

''లేదండీ. బాబు అచ్చంగా వాళ్ళ నాన్న పోలికే''

''అవునా? ఏమో. నాకయితే మీరే కనిపిస్తున్నారు బాబులో. ఆయన మిమ్మల్నొదిలి కేంపుకెలా వెళ్తున్నారోగానీ..నేనయితే ఆఫీసుకయినా వెళ్ళేవాణ్ణికాను'' అన్నాడు విక్రం.

ఆమె ముఖం ముడుచుకుంది. కళ్ళు ఎరుపెక్కాయి. ముక్కు పుటాలదిరాయి. పెదాలు వణికాయి.

''మావారు జీవితానికి అర్థం తెలిసిన మనిషి. దేనికెంత సమయం కేటాయించాలో తెలిసినవారు'' అంది చురక అంటిస్తూ.

''సారీ! నా ఉద్దేశం అది కాదు. నన్నపార్థం చేసుకోకండి. ఆడవాళ్ళను ఒంటరిగా వదిలి వెళ్ళటం..అదే..ఏ అవసరమొచ్చినా..మరాయన మాత్రం ఏం చేస్తార్లెండి..ఉద్యోగ ధర్మం..తప్పదు'' అన్నాడు తడబడుతూ.

ఆమె ఇంట్లోకెళ్ళి కూల్‌డ్రింకు తెచ్చి ''తీసుకోండి'' అంది.

ఆ తరువాత రెండు, మూడుసార్లు ఏవో అవసరంలో ఆమె చేతిని తాకటం, ద్వంద్వార్థాలతో తన మనసెరిగించటం..మరోసారి ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు బరితెగించి బయటపడటం..జరిగింది. ఆమె చీదరించుకుంది. తప్పించుకు తిరిగింది.

ఒకరోజు...

విక్రం ఒంటరిగా ఉన్నాడు. లహరి పుట్టింటికెళ్ళింది. రాత్రి 'స్మిత' ఊహలతో కాలక్షేపం చేస్తున్నాడు. అంతలో తలుపు చప్పుడయింది. తెరిచాడు.

ఎదురుగా ఆందోళనతో స్మిత.

''ఏమండీ! ఆయనింట్లో లేరు. బాబుకేమయిందో తెలీదు. మెలికలు

## వెరైటీ

**ఎప్పుడూ సెక్సీ సీన్స్‌లో దర్శనమిచ్చే సెలీనా జైట్లీ బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు టాలీవుడ్‌లో నటించబోతోంది. ఈమె ఇలా నటిస్తే చూడాలని తెలుగు ప్రేక్షకులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. అలాంటి వారికిది శుభవార్తే. మోహన్‌బాబు తనయుడు విష్ణువర్ధన్‌బాబు హీరోగా నిర్మిస్తున్న సూర్యం సినిమాతో సెలీనా తెలుగుతెరకి అరంగేట్రం చేయబోతోంది. 'మోహన్‌బాబుగారి క్రమశిక్షణ, అంకితభావం నన్ను ఇక్కడికి రప్పించింది. తెలుగులో నిలదొక్కుకోవడానికి ఇది మంచి నాందిగా భావిస్తున్నాను' అని చెబుతున్న సెలీనా నటన ఎలా ఉంటుందో?**

తిరిగిపోతున్నాడు. ప్లీజ్.. హాస్పిటల్‌కి తీసుకెళ్ళాలి. హెల్ప్ చెయ్యరూ?'' అంది దీనంగా.

''కూర్చో. అసలేమయింది?'' అన్నాడు చెయ్యిపట్టుకుంటూ.

''ప్లీజ్ ముందు లేవండి'' అంది దూరంగా జరుగుతూ.

విక్రం లేచాడు. బట్టలు మార్చుకున్నాడు. తలుపులేసి కారు తీసి ''పద'' అన్నాడు. ఆమె భుజాన బాబునెత్తుకుని, శోకదేవతలా కారులో కూర్చుంది.

''కంగారుపడకు స్మితా! నాకు తెల్సిన మంచి డాక్టరున్నాడు. అక్కడికి తీసుకెళ్తాను'' అని కావాలనే ప్రక్కనే ఉన్న ఆమె కురులు సవరించి, కన్నీళ్ళు తుడిచాడు.

డాక్టర్ దగ్గరకెళ్ళాడు డాక్టర్ బాబుని టెస్ట్ చేసి, ఐసీయులో ఉంచి ''ఈ రాత్రి ఇక్కడే ఉంచాలి'' అన్నాడు.

''ఆయనకు మెసేజ్ పంపిద్దామంటే..ఆయన సెల్ ఇంట్లో మరిచిపోయి వెళ్ళారు'' అంది విక్రంతో.

''ఏం భయం లేదు. నేనున్నాగా'' అన్నాడు ఆమె భుజాన్ని తట్టి.

ఆమె అతన్ని పాముని చూసినట్టు చూసింది.

రెండు గంటల తరువాత డాక్టర్ వచ్చి- ''ఏం భయం లేదమ్మా! ఏదో పురుగు కరిచింది. టైంలో తీసుకొచ్చారు. గండం గట్టెక్కింది. వెళ్ళి చూడండి. మళ్ళీ ఇంజక్షనిస్తే నిద్ర పట్టేస్తుంది. తెల్లార్లేచి తీస్కెళ్ళొచ్చు'' అన్నాడు.

''థాంక్యూ డాక్టర్, థాంక్స్'' అన్నాడు విక్రం. స్మిత వెయ్యి దేవుళ్ళకు మొక్కుకుంది.

వెళ్ళి, బాబును చూసింది. బాబును చుట్టేసి బావురుమంది. ''ఏయ్, స్మితా! ఏంటి చిన్నపిల్లలా? ధైర్యంగా ఉండాలి!'' అని సమయం కలిసొచ్చిందని వెన్ను నిమిరాడు. ఆమె అదేం పట్టించుకోలేదు.

ఆ రాత్రి ఆమె బాబు దగ్గరే ఉంది. బాబునే చూస్తోంది. విక్రం కాఫీ తెచ్చి ఇచ్చాడు. ఆమె వద్దంది. ''ప్లీజ్. అలా అనకు. నాకోసం తాగాలి!'' అని తలమీద చెయ్యేసి కప్పు నోటికందించాడు.

'భగవంతుడా! ఏమిటీ విషమ పరీక్ష!' అని లోలోపల కుళ్ళిపోయింది. మరికాసేపటికి బాబు అటూ, ఇటూ కదుల్తుంటే విక్రం చెయ్యివేసి చూసాడు ''మరేం ఫర్వాలేదు స్మితా! బాబు బ్రహ్మాండంగా ఉన్నాడు'' అన్నాడు.

అతను ఆమె గుర్తించాలనే ఏకవచనం ప్రయోగిస్తున్నా - ఆమె గుర్తించినా ఆ పరిస్థితిలో ఆ విషయం గురించే ఆలోచించలేదు.

''మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలీటం లేదు. మీకు శ్రమిచ్చాను. చాలా థాంక్స్'' అంది చేతులు జోడించి.

''వద్దు. నాకు కృతజ్ఞతలు చెప్పొద్దు. నీ కోసం ఏం చెయ్యమన్నా చేస్తాను. నా ప్రాణాలయినా ఇస్తాను. నా మనసు నీకు తెలుసు. నన్ను ధన్యుణ్ణి చెయ్యి. ఆ తరువాత నేనేమయిపోయినా పరవాలేదు'' చటుక్కున వంగి ఆమె పాదాలను తాకాడు.

''ప్లీజ్. మీకిది ధర్మం కాదు. నేను వేరొకరి అర్ధాంగిని. మీరు నన్నాదుకున్నారు. నిజమే. మీ రుణం తీర్చుకోలేనిదే. నాకు పుత్రభిక్ష పెట్టి నా మానాన్ని పణంగా కోరటం సమంజసమా? నన్నో చెల్లెలుగా చూడలేరా?'' ఆమె ఏడుస్తూ- రెండు చేతులూ జోడించింది.

''సరే నీ ఇష్టం. నిన్ను బలవంతం చెయ్యను. కానీ ఇది నా నిర్ణయం. నీకు పది రోజులు గడువిస్తున్నాను. నాకోసం నీ మనసు-పోనీ కృతజ్ఞతా 'ప్రతిఫలం'గానైనా సరే- ఒక్కరోజు మార్చుకో. మళ్ళీ నేన్నీవైపు చూడను. నీకు నామీద జాలీ, దయా, కరుణా ఏమీ కలగక, నీ పాతివ్రత్యానికే ప్రాధాన్యత నిస్తే...పదిరోజుల తరువాత నేన్నీకు కనిపించను. ఎవరికీ అందకుండా ఈ లోకాన్నే విడిచి వెళ్ళిపోతాను'' అన్నాడు ఆమెకు దూరంగా జరుగుతూ.

ఆమె జవాబివ్వలేదు. తల మునుకుల మధ్య పెట్టుకొని వెక్కి వెక్కి ఏడుస్తోంది. కాసేపటికి తేరుకుని, కళ్ళు తుడుచుకుని, ''సరే ఆలోచిస్తాను'' అంది.

విక్రం ఎగిరి గంతేసాడు.

ఆ తరువాత వారం రోజులు గడిచాయి. ఆమె కనిపించలేదు. ఎనిమిది.. తొమ్మిది.. పది.. ఆవేళ తిన్నగా వెళ్ళాడు.

''ఇవాళ పదోరోజు గుర్తుందా? రేపు నేనెక్కడుండేదీ మీ నిర్ణయం మీద ఆధారపడి ఉంది'' అన్నాడు ధైర్యంగా.

''గుర్తుంది'' అన్నది ముభావంగా.

విక్రం మరోసారి గాల్లో తేలాడు. మనసునిండా మధురోహలు.

సరిగ్గా పది గంటలకు ఒక్క నిమిషం తక్కువ. నిమిషాలు సెకండ్లుగా మారుతున్నాయి.

అప్పుడతనికో భయంకరమైన ఆలోచన వచ్చింది!

ఒక వేళ ఆమె రాకపోతే!

'అవును. ఆమె రాకపోతే.. తను చనిపోగలడా? అంత ధైర్యం తనకుందా? తెగించకపోతే ఆమె ముందు చులకన కాదా?

## కొత్త ఇన్నింగ్స్

**బాలీవుడ్‌నుంచి టాలీవుడ్‌కి రావడం కామన్ అయిపోయిందిప్పుడు. అసలు సంగతేంటంటే బాలీవుడ్ తార మల్లికా షెరావత్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ని ఇప్పుడు టాలీవుడ్‌తో ప్రారంభిస్తోంది. రవితేజ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మల్లిక తన అందాల్ని ఆరబోసి కెరీర్‌లో కొత్త ద్వారాల్ని తెరవబోతోందన్నమాట. రమేష్ దర్శకత్వంలో మాస్ హీరో రవితేజ సరసన నటిస్తున్న మల్లిక మెరుపులు సామాన్యమైనవేం కాదని త్వరలో తెలిసాస్తుంది. బాలీవుడ్‌లో ఆమె నటించిన క్వాహీస్ చిత్రం సంచలనం రేపింది. మరో కొత్త సంచలనం కోసం మనం ఎదురుచూడాల్సిందే.**



కనీసం...చావుతప్పే ఆత్మహత్యా ప్రయత్నమైనా చెయ్యాలి! ఆమెకు భయం పుట్టించాలి. ఆమె అంటే తనకెంత ఇష్టముందో ఆమె గ్రహించాలి. ఆమె కఠిన శిల అయినా కరగక మానదు.'

అతనిలో మైకం..ఒంటినిండా ఆవరించిన కోరిక!

అనుకున్నంతలో కాలింగ్ బెల్లు మ్రోగింది. ఆమె అయితే రెండు చేతులతో ఎత్తి గిరగిరా తిప్పేసి..ముద్దులవాన కురిపించాలని..ఎప్పట్నించో అనుకున్న ఆలోచన..వేసుకున్న పథకం గీసుకున్న ప్రణాళిక!

తలుపు తీసాడు..ఆమే!

కానీ ఆమె రాగానే ఎలా స్వాగతం చెప్పాలనుకున్నాడో అన్నీ మరిచిపోయాడు. ప్రక్కకు జరిగాడు. ఆమె లోనికొచ్చింది. చుట్టూ చూసింది. ఆమె శృంగారదేవతలా లేదు. కళ్ళలో ఏం ప్రసన్నత లేదు.

''ఏంటలా చూస్తున్నావు. నీ కోసమే ఇవన్నీ?''

మంచం నిండా మల్లెలు. గదంతా ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న పెర్ఫ్యూమ్ పరిమళం.

''ఇంత అవసరమా?'' అడిగింది తలెత్తకుండా.

''ఈరోజు నా జీవితంలో మరపురానిదిగా ఉండాలి. అందుకే ఇవన్నీ!''

''సరే. నేను మాట తప్పితే మీకు 'ఆత్మహత్య' చేసుకునే ధైర్యం ఉందని నమ్మమంటారా?'' అంది.

''నాకు తెలుసు'' అని లేచి నిద్రమాత్రల సీసా తెచ్చి చూపాడు.

''నేను చావుకి భయపడే పిరికివాణ్ణి కాదు. నేను సాధించాలనుకునే పనిలో చావుకైనా భయపడను'' అన్నాడు. ''ఇప్పటికైనా నమ్మకం కుదిరిందా?'' అన్నాడు.

''కుదిరింది. కానీ నమ్మక ద్రోహం చెయ్యలేక పోతున్నాను. నా మీదెంతో నమ్మకం పెట్టుకున్న 'మా వారి' కళ్ళు కప్పి ఇలా ప్రవర్తించటానికి మనసొప్పటం లేదు. భగవంతుడు నాకెందుకు 'అగ్నిపరీక్ష' పెట్టాడో అర్థం కావటం లేదు'' అంది దుఃఖంతో.

అతను నిలబడ్డాడు. ఆమెను సమీపించాడు. ఆమె కురులలో సన్నజాజుల మాలను తురమబోయాడు.

''ఒక్క విషయం! నా ప్రశ్నలకు జవాబు చెప్పండి. తరువాత మీ ఇష్టం'' అందామె. అతను వెనక్కి తగ్గాడు.

''ఆడదైనా-మగాడైనా కష్టాల్లో ఉన్నప్పుడు మరో మనిషిని ఆదుకోవటం 'ఆపద్ధర్మం' కాదా? ఆపద్ధర్మంగా ఆదుకున్న మనిషి-ఎదుటి మనిషిలో చెరగని ముద్ర వేయాలిగానీ- తుచ్ఛమైన కోరికను ప్రతిఫలంగా కోరుకోవచ్చునా? సపోజ్..లహరి గారు నా ప్లేసులో ఉండి..మీ ప్లేస్‌లో మా ఆయనే ఉండి..మీలాగే మా ఆయన ప్రవర్తించి ఉంటే..మీ పరిస్థితెలా ఉండేదో ఒక్కసారి ఊహించుకోండి'' అందామె.

అతను చెమటల్లెక్కాడు. ఒక్క అడుగు వెనక్కు వేసాడు. కళ్ళు బైర్లుకమ్మాయి.

''ఓ.కే. నేను మీకు ధర్మోపదేశం చెయ్యాలని రాలేదు. మీరు ఎన్ని చెప్పినా మారతారని నమ్మకం నాకు లేదు. మీకే కాదు నాకూ పట్టుదల ఉంది. నా 'శీలం' చెడిన మరుక్షణం ప్రాణానికి ప్రాణం అయిన నా భర్తకు నా వల్ల అన్యాయం జరుగుతుందని నాకు తెలుసు. నేను లేకపోతే ఆయన బతకలేరనీ తెలుసు. అయినా..తప్పుచేసి..మనసులో కుళ్ళిపోయి..నిరంతరం ఆయనతో కాపురం చెయ్యలేను.''

విక్రంలో తీపి ఆలోచనలు ఆ మాటలతో చేదెక్కిపోతున్నాయి.

మనసు సంకట స్థితికి లోనయింది.

ఆమె మాటలు కొనసాగించింది. ''అందుకే..నేనూ నా చావుకి రంగం సిద్ధం చేసుకున్నాను. నాగుపాము కాటేస్తే మనిషి చావక తప్పదు కదా! అందుకే..అందుకే..నేనీ నిర్ణయం తీసుకున్నాను. మీ 'కామం' నా బూడిదను చూసి నీరుకారిపోవాలి. అందమైన ఏ 'ఆడది' మీ కామజ్వాలకు మాడిపోకూడదు మళ్ళీ. నా చావుతో మీకు ఆడవాళ్ళ అందం వెగటు పుట్టించాలి. నేనింకే రకమైన నిర్ణయం తీసుకున్నా, మీ చావుకి కారకురాలినైనా అది 'లహరి'కి శాపమవుతుంది. నేను బలైపోయినా..ఆమె పసుపు కుంకుమలు పదిలంగా ఉండాలి. నేను మీకు మాటిచ్చాను. మాట తప్పటం..ఆత్మహత్యా సదృశ్యమే. రండి. మీ కోరిక తీర్చుకోండి'' అని ఒక్క నిమిషం ఆగి,

''లహరిగారు తరచూ ఫోన్ చెయ్యమని నంబరిచ్చారు. నేనెళ్ళి మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకోమని చెప్పాలి. ఆవిడ నా ఫోన్ కోసం ఎదురుచూస్తుంటారు'' అని ''ఎందుకాలోచిస్తారు. రండి'' అంది రెండు చేతులూ చాపి.

అతను శిథిలమైపోయాడు. ముక్కలయిపోతున్నాడు. ఆలోచించలేకపోతున్నాడు. ''వెళ్ళిపోండి. వెళ్ళిపోండి. ప్లీజ్. నన్ను క్షమించండి'' అతనామె పాదాల మీద పడ్డాడు.

★ ★ ★

''థాంక్స్ స్మితగారూ! ఆయన్ను దారిలో పెట్టాలని నేను చేసిన ప్రయత్నాలేవీ ఫలించక 'నా ఖర్మ' అని సరిపెట్టుకుపోతున్నాను. ఈ సంవత్సరకాలంలో ఆయన చాలా మారిపోయారు. అయితే నాకిప్పటికీ ఒక సందేహం ఉండిపోయింది అడగనా?'' అంది లహరి.

''అడగండి'' అన్నట్టు చూసింది స్మిత.

''మీ మాటలకీ మా ఆయనలో మార్పు రాక జరగకూడనిది జరిగితే ఏం చేసేవారని?''

''ఆపద్ధర్మంగా 'భగవంతుడే ఆదుకునేవాడేమో' అని - నా జాగ్రత్తలు నేను ముందే తీసుకున్నాను'' అంది నవ్వుతూ.

☆

## ఆకర్షణ

చూడగానే ఆకట్టుకునే రూపం సొంతం చేసుకున్న ఛార్మికి అనుకోని అదృష్టం తలుపు తట్టినట్టయింది. 'నీ తోడు కావాలి'తో నటించిన ఛార్మి ఇప్పుడు అగ్రతారల సరసన నటించాలని ఉవ్విళ్ళూరుతోంది. త్రిష, జెనీలియా, శ్రీయలకి ధీటుగా అవకాశాల్ని చేజిక్కించుకుంటోంది. అచ్చమైన తెలుగమ్మాయిలా ఉండే ఛార్మికి అప్పుడే అభిమానుల సందడి ఎక్కువైపోయింది. త్వరలో విడుదల కానున్న 'శ్రీ ఆంజనేయం'లో కన్పించనున్న ఛార్మిని తమ చిత్రాల్లో నటించమంటూ నిర్మాతలు కోరుతున్నారట.

